# గౌరవనీయ న్యాయమూర్తి డా.చిల్లకూరు సుమలత

## క్రిమినల్ పిటిషన్ నెంబరు.3460/2018

**ఉత్తర్వు:**

1. సికింద్రాబాద్ లోని 6వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో సెషన్స్ కేసు నంబరు.358/2017లో 1 మరియు 2వ నిందితులుగా పేర్కొనబడిన ప్రస్తుత పిటిషనర్ లను నిరపరధులుగా సూచిస్తూ వారిపైన పెండింగులో ఉన్న ప్రొసీడింగులను రద్దు పరచాలని కోరుతూ సెక్షన్ 482 భారత శిక్షాస్మృతి కింద ప్రస్తుత క్రిమినల్ పిటిషన్ దాఖలైంది.

2. పిటిషనరుల తరపున విద్యావంతుడైన ఆన్ రికార్డు న్యాయవాది శ్రీ లియోరాజుకు ప్రాతినిథ్యం వహించే విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది శ్రీ టి. ప్రద్యుమ్న కుమార్ రెడ్డి వాదనలను విన్నము. 1వ ప్రతివాది– రాష్ట్రం తరపున విద్యావంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను కూడా విన్నాము.

3. 2వ ప్రతివాదికి పంపిన నోటీసు “క్లెయిమ్ చేయబడలేదు అనే ‘పీటీ’ రాతతో తిరిగొచ్చింది.

4. అభియోగ పత్రంలో ప్రస్తావించిన విషయాల ద్వారా గ్రహించిన కేసు వాస్తవాలు పరిమిత పరిధిలో.. మృతుడు– విజయ్ కుమార్ ( క్లుప్తత కోసంఇందులో ఇక మీదట ‘మృతుడు’గా పేర్కొనబడతాడు) గత పదేళ్లుగా వర్ల పూల్ కంపెనీలో సర్వీస్

ఇంజనీరుగా పని చేస్తున్నాడు. మృతుడు– విజయ్ కుమార్ మరణించడానికి రెండు సంవత్సరాల ముందు వెస్ట్ మారేడ్ పల్లిలోని కృష్ణ పురి కాలనీలో శ్రీ సాటి గణేష్ ఎలక్ట్రానిక్స్ పేరిట ఒక కార్యాలయాన్ని ప్రారంభించాడు. ఆ కంపెనీ ఉత్పత్తులను విక్రయించడానికి అతను వర్ల్ పూల్ కంపెనీ నుండి ఏజన్సీని తీసుకున్నాడు. తమ ఉత్పత్తులను విక్రయించేందుకు నిందితులు లక్ష్యం (టార్గెట్) నిర్ధేశించారు. విక్రయాలను పెంచాల్సిందిగా మృతుడిని ఒత్తిడి చేయ నారంభించారు. నిందితులు నిర్ధేశించిన లక్ష్యాన్ని కనుగుణంగా సామగ్రిని బలవంతంగా సరఫరా చేశారు. దాంతో ఆ ఒత్తిడిని తట్టుకోలేక మరియు నిర్ధేశించబడిన లక్ష్యం చేరుకునేలా సామగ్రిని విక్రాయించలేకపోవడంతో చివరకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించే ముందు తనను నిందితులు వేధించినట్టుగా పేర్కొంటూ సూసైడ్ నోట్ రాశాడు. అందులో ఇంకా " మేము అప్పు చేసి బిజినెస్ చేస్తున్నాము, మీరు చేస్తే చేయండి లేదంటే చావండి, లేదంటే మీ దగ్గర పని చేస్తున్న వాళ్లను తీసేసి కొత్త వాళ్లను పెట్టుకోండి వగైరా..." నిర్ధిష్టమైన సూచన చేసినట్టుగా ఉంది. ఆ ప్రకారంగా నిందితులు మృతుడిని ఆత్మహత్మ చేసుకునేలా ప్రేరేపించారు, తద్వారా వాళ్లు భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 రెడ్ విత్ సెక్షన్ 34 కింద శిక్షర్హమైన నేరానికి పాల్పడ్డారు.

5. పిటిషనరులను నిరపరాధులుగాపేర్కొంటూ పిటిషనరుల తరపు విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ 1వ పిటిషనరు ఫరిదాబాద్ నివాసి గాను 2వ పిటిషనరు చెన్నయ్ నివాసిగాను వెల్లడించారు. సంబంధిత నేరంతో పిటిషనరులను సాధానించడానికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా ఎలాంటి ఆధారాలు లేవన్నారు. విద్యావంతుడైన న్యాయవాది వాదనలు కొనసాగిస్తూ పిటిషనరుల పాత్ర ఏదైనా ఉందని

చెప్పడానికి ఆరోపిత సూసైడ్ నోట్ తో సహ ఆ ప్రస్తావన ఎక్కడా పేర్కొనబడ లేదన్నారు. విద్యావంతుడైన న్యాయవాది ఇంకా వాదిస్తూ ఈ కేసు భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 పరిధిలోకి రాదని, కంపెనీ విక్రయాలు పెంచాల్సిందిగా మృతుడి పైన ఒత్తిడి పెరిగిందన్న ప్రాసిక్యూషన్ వాదనను వాస్తవమైనదిగా పర్గానించినప్పటికి దానార్ధం నిందితులు మృతుడిని ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించినట్లు కాదని విన్నవించారు. విద్యావంతుడైన న్యాయవాది వాదిస్తూ భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 కింద శిక్షర్హమైన నేరాన్ని నిరూపించడానికి కావల్సిన అవసరాలు ప్రస్తుత కేసులో లేవని, అందువల్ల, పిటిషనరులపై పెండింగులో ఉన్న సదరు నేరానికి సంబంధించిన ప్రొసీడింగులను రద్దు చేయవలసిందని నివేదించారు.

6. మరోవైపు, విద్యావంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపిస్తూ మృతుడు పిటిషనరుల కింద పని చేస్తున్నాడని మరియు కొత్త ప్రాడక్ట్ ను లాంచ్ చేసిన పిటిషనరులు సదరు ప్రాడెక్ట్స్ అమ్మకాలను పెంచాల్సిందిగా నిర్ధిశిస్తూ లక్ష్యాన్ని (టార్గెట్) నిర్ధేశించారు. దాన్ని మృతుడు తట్టుకోలేక పోయాడు. విద్యావంతుడైన న్యాయవాది అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంకా వాదిస్తూ మృతుడు ఇంకా అతని సహచరులు సంబంధింత వ్యక్తులను కలసి తమను బలవంతం చేయవద్దని, నిర్ధేశించిన లక్ష్యం ప్రకారం ఉత్పత్తులను తాము విక్రయించలేకపోతున్నామని అభ్యర్ధించ్చినప్పటికి నిందితులు ఎటువంటి దయా దాక్షిణ్యాలు చూపలేదు సరికదా వాళ్లు మరోప్రక్క మృతుడిని ఆత్మహత్య చేసుకునేలా పురికొల్పారు మరియు వాళ్లు వ్యాపారం చేయలేకపోతే చనిపోవచ్చని బహిరంగం గానే అన్నారని, ఆ మాటలకు ఇంకా పెట్టిన

క్షోభకు మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడని, అందువల్ల ట్రయల్ కొనసాగించాలని నివేదించాడు.

7. “సూసైడ్” (ఆత్మహత్య) అన్న పదం భారత శిక్షాస్మృతిలో ఎక్కడా ప్రస్తావించడలేదు. అయితే, “సూసైడ్” అన్న పదాన్ని ‘ఆత్మహత్య’గా పేర్కొనవచ్చు. ఆ సందర్భంలో భారత శిక్షాస్మృతి సెక్షన్ 309 ఆత్మహత్యను శిక్షర్హమైన నేరంగా పరిగణిస్తే, భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 ఆత్మహత్య చేసుకోవడానికి దుష్ప్రేరణ చేసినందుకు శిక్షను నిర్ధేశిస్తుంది. ఒక వ్యక్తి మారేతర వ్యక్తి దుష్ప్రేరణ చేసిన కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లయితే, సదరు వ్యక్తి భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 ప్రకారం శిక్షర్హుడవుతాడు.

306. ఆత్మహత్యకు దుష్ప్రేరణ:–

> ఏ వ్యక్తియైనను ఆత్మహత్య చేసికొనినచో, అట్టి ఆత్మహత్య చేసికొనుటకు దుష్ప్రేరణ చేయువారెవరైనను పది సంవత్సరముల దాకా ఉండ గల కాలవధికి రెండిటిలో ఒక రకపు కారా వాసముతో శిక్షించబడుదురు, మరియు జూర్మానకు కూడా పాత్రులగుదురు.

8. భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 ప్రకారం, ఏ వ్యక్తి ఆయన వేరొకరిని ఆత్మహత్య చేసుకునేలా దుష్ప్రేరణ చేసినట్లయితే శిక్షించబడతాడు. అందువల్ల ‘దుష్ప్రేరణ’ అన్న

పదం అధిక ప్రాముఖ్యత సంతరించుకుంది. భారత శిక్షాస్మృతి సెక్షన్ 107 ప్రకారం దుష్ప్రేరణ పదం ఈ క్రింది విధంగా నిర్వచించబడింది:-

**"సెక్షన్ 107 :- ఒక విషయానికి దుష్ప్రేరణ**

ఒక వ్యక్తి ఒక పనిని చేయడానికి పురి కొల్పినచో, అతను-

మొదటిది:- ఒక పనిని చేయుటకు ఏ వ్యక్తినైనను పురి కొల్పినచో, లేక

రెండవది:- ఆ పనిని చేయుటకు ఒక ఇతర వ్యక్తితో గాని ఒకరి కన్నా ఎక్కువ మంది ఇతర వ్యక్తులతో గాని కుట్రలో చేరియుండగా, ఆ పనిని చేయుటకు గాను ఆకుట్రను అనుసరించి ఒక కార్యమును చేయుట అయినను, శాసననుసారము చేయవలసిన దానిని చేయకుండుట అయినను జరిగినచో, లేక

మూడవది:- ఏదేని కార్యమును చేయుట లేక శాసనానుసారము చేయవలసిన దానిని చేయకుండుట ద్వారా ఆపనిని చేయుటకు ఉద్ధేశపూర్వకముగ తోడ్పడినచో,-

ఆ వ్యక్తి ఆ పనిని చేయుటకు దుష్ప్రేరణ చేసిన వాడగును.

విశదీకరణము 1. - ఒక వ్యక్తి బుద్ధి పూర్వకముగా తప్పుగా తెలుపుట ద్వారా నైనను, వెల్లడించుటకు తనకు బాధ్యత గల ఒక ముఖ్యమైన సంగతిని బుద్ధి పూర్వకముగా తెలుపకుండుట ద్వారా నైనను, స్వచ్ఛంధముగా ఒక పని

చేయించిన, లేక చేయదునట్లు చేసిన, లేక చేయించుటకు గాని చేయబడునట్లు చేయుటకు గాని ప్రయత్నించిన ఆ వ్యక్తి, ఆపనిని చేయుటకు పురికొల్పునట్లు చెప్పబడును.

ఉదాహరణ:– 'ఏ' అను ఒక పబ్లిక్ అధికారి ఒక న్యాయస్థానపు వారంటు ద్వారా 'జడ్'ను పట్టుకొనుటకు ప్రాధికార మొసగబడినాడు. 'బీ' ఆ సంగతిని ఎరిగి యుండి, 'సీ' అనునతడు 'జడ్' కాడని కూడా ఎరిగి యుండి 'సీ' యే 'జడ్' అని బుద్ధి పూర్వకముగా 'ఏ'కు చెప్పి తద్వారా ఉద్దేశపూర్వకముగా 'ఏ'చే 'సీ'ని పట్టుకొనునట్లు చేయించును. ఇచట, పురికొల్పుట ద్వారా 'సీ'ని పట్టుకొనుటకు 'బీ' దుష్ప్రేరణ చేసిన వాడగును.

**విశదీకరణము.2** – ఒక కార్యము చేయుటకు ముందు గాని, చేయుచున్నప్పుడు గాని, ఆ కార్యమును సుకరణము చేయుటకై ఏ పనినైనను చేసి, తద్వారా ఆ కార్యమును సుకరము చేయువారెవరైనను, ఆ కార్యము చేయుటకు తోడ్పడినట్లు చెప్పబడుదురు.

9. ఈ విధంగా, భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 పరిధిలో కేసును నిర్ణయించడానికి, ఒక వ్యక్తి మరొకరితో ప్రేరేపించబడ్డాడని లేదా చేరియున్నాడని లేదా ఉద్దేశపూర్వకంగా మరొకరికి తోడ్పడ్డాడని లేదా ఒక ముఖ్యమైన సంగతిని తప్పుగా సూచించడం లేదా తెలుపకుండా ఉద్దేశపూర్వకంగా దాచి పెట్టాడని నిర్ధారించాలి. అటువంటి దుష్ప్రేరణ

లేదా మరొకరితో చేరి యుండడం లేదా తోడ్పడడం లేదా తప్పుగా సూచించడం లేదా దాచి పెట్టడం ఆ వ్యక్తి ఆత్మహత్యకు పురి కొల్పినట్లు చెప్పబడుతుంది.

10. అందువల్ల మృతుడు ఆత్మహత్మ చేసుకోవడానికి పిటిషనరులలో అటువంటి దుష్ప్రేరణ ఉందా లేదా అనేది ఇక్కడ ప్రాథమికంగా చూడాలి. అయితే ఒక వ్యక్తిని యాదృచ్ఛికంగా చనిపోవాలని కోరినప్పటికీ, అది 'దుష్ప్రేరణ' అనే పద బంధం పరిధిలోకి రాదని పిటిషనరుల తరపు విద్యావంతుడైన న్యాయవాది అభిప్రాయం వెలిబుచ్చుతూ, స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ వర్సెస్ ఇంద్రజిత్ కుందు అండ్ అదర్స్ [(2019)10 సుప్రీం కోర్టు కేసెస్ 188) కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును ప్రస్తావించారు. తీర్పులోని 11వ పేరా ఈ కింది విధంగా ఉంది:-

> "11.రికార్డులోని విషయాలను బట్టి స్పష్టమవుతున్నది ఏమిటంటే ప్రతివాదులు సెక్షన్ 306/34 కింద మోపబడిన అభియోగాల ఆధారంగా ప్రధానంగా మృతురాలి మరణ వాంగ్మూలాలు మరియు దర్యాప్తు సమయంలో నమోదైన వాంగ్మూలాలు (స్టేట్ మెంట్లు) ఆధారంగా ముందు కెళ్తున్నారు. వాస్తవిక ఫిర్యాదు దారుని కేసు ప్రకారం కూడా, 1వ ప్రతివాది తల్లిదండులైన 2 మరియు 3వ ప్రతివాదులు మృతురాలిని కాల్ గర్ల్ (టెలిఫోనులో పిలిచే వ్యభిచారణి) అంటూ బిగ్గరగా పిలిచారు. ఇది 05-03-2004న జరిగింది మరియు మృతురాలు 06-03-2004న ఆత్మహత్మ చేసుకుంది. రికార్డులో పేర్కొన్న వివరాలను పరిశీలించిన తర్వాత ప్రస్తుత కేసులో ప్రతివాదుల పైన ఆరోపితమైన దుష్ప్రేరణకు పాల్పడినట్టుగా, మా అభిప్రాయం ప్రకారం, ఎలాంటి సందర్భం

గోచరించడం లేదు. బాధితురాలి ఆత్మహత్యకు ప్రతివాదుల దుష్ప్రేరణ కారణమని చెప్పడానికి లేదు. అదే కాదు, ప్రతివాదుల చర్య ఫలితంగా బాధితురాలికి ఆత్మహత్య తప్ప మరో మార్గం లేకపోయిందని చెప్పడానికి లేదు. బాధితురాలు ఆత్మహత్యకు ప్రతివాదులెవరూ ప్రేరేపించడం గాని కోరడం గాని, దురారోపణ చేయడం గాని చేయలేదు. స్వామి ప్రహ్లాద దాస్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యం.పి. [1995 సప్లిమెంట్(3) యస్.సి.సి.438) కేసులో భార్యభర్తల మధ్యన పోట్లాట సందర్భంగా, "వెళ్లు వెళ్లి చావు" అన్న భర్త వచనాలను ఈ కోర్టు పరిశీలించి అలాంటి వచనాలు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రత్యక్ష కారణం కాదని తీర్పు చెప్పింది. అటువంటి పరిస్థితులలో, పైన పేర్కొనబడిన తీర్పులో సెషన్స్ జడ్జి విచారణకు ఎదుర్కోవడానికి అప్పీలుదారుని పిలిపించడంలో తప్పిదానికి పాల్పడ్డారని ఈ కోర్టు తీర్పునిస్తూ ప్రొసీడింగులను రద్దు పరచింది."

11. ఇది గాక, రుణం మొత్తాన్ని చెల్లించమని ఒత్తిడి చేసినపుడు, అలాంటి ఒత్తిడి కారణంగా ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నప్పటికీ ఆవిధమైన ఆత్మహత్యకు కూడ కారణం దుష్ప్రేరణ అని చెప్పజాలమని పిటిషనరుల తరపు విద్యావంతుడైన న్యాయవాది వాదిస్తూ డి.కృష్ణ వర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణ (2019 యస్.సి.సి. ఆన్ లైన్ 3089) కేసులోని తీర్పును ప్రస్తావించారు. ఆ తీర్పులోని 12వ పేరా ఈ విధంగా ఉంది:-

"12. ప్రస్తుత కేసులో, సూసైడ్ నోట్ లో, రుణం మొత్తం చెల్లించాల్సిందిగా పిటిషనరులు తనను వేధించారని మృతుడు పేర్కొనడం మినహా వేదించారని

మృతుడు పేర్కొనడం మినహా వారిద్దరూ మృతునికి ఉద్దేశపూర్వకంగా ఏదైనా చర్యకు పాల్పడిన లేదా మృతునికి ఉద్దేశ పూర్వకంగా ఏదైనా సహాయక చర్య లేదా నిర్ధిష్ట సంఘటన గురించిన ప్రస్తావనేది ఏది లేదు. నిర్ణీత గడువులోగా రుణం మొత్తం చెల్లించలేక, పిటిషనరులు ఇంటికి వచ్చి గలాటి సృష్టిసారే మోనన్న సంశయంతో భయపడి మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సూసైడ్ ఎటువంటి నిర్ధిష్ట ఉదాహరణ లేకుండా కేవలం పేర్లకు పేర్కొనడం మాత్రాన మృతునికి ఉద్దేశపూర్వకంగా సహాయ పడడం లేదా ఆత్మహత్య చేసుకునేలా పురికల్పడం అనేది భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 ప్రకారం నేరంగా పరిగణం పబడదు. సూసైడ్ నోట్ లోని అస్పష్టమైన మరియు మామూలు అభ్యంతరాలు భారత శిక్షాస్మృతి సెక్షన్ 107లో చెప్పబడిన అంశాలకు సరిపడవు కాబట్టి అభియోగ పత్రంలో పేర్కొన్న ఆరోపణలు భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 ప్రకారం శిక్షర్హమైన నేరంగా పరిగణించబడవు."

12. ఇంకా, ఆత్మహత్య నేరం చేయడానికి ఎటువంటి దుష్ప్రేరణ లేనప్పుడు, మృతుడిని ఎవరైనా వేధింపులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు మాత్రమే సరిపోవని వాదిస్తూ పిటిషనర్ తరపు విద్యావంతుడైన న్యాయవాది జియో వర్గీస్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ రాజస్థాన్ అండ్ అనదర్ (ఎల్.ఎల్.2021 యస్.సి.539) కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును ప్రస్తావించారు. పేరా 22లో కోర్టు ఈ విధంగా తీర్పు నిచ్చింది:-

“22. భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 ప్రకారం ఆత్మహత్య నేరం చేయడానికి ఆరోపించబడిన దుష్ప్రేరణకు కావలసింది ఏమిటంటే ఆత్మహత్య చేసుకోవడానికి ప్రత్యక్షంగా గాని లేదా పరోక్షంగా గాని దుష్ప్రేరణ ఉండాలి. అయితే మృతుడిని ఇతర వ్యక్తి వేధింపులకు గురి చేస్తున్నాడన్న ఆరోపణలు మాత్రమే సరిపోవు, అటువంటి నిందితుల ఒత్తిళ్లు ఆత్మహత్యకు పురి కొల్పినట్లయితే తప్ప. ఇంకా ఆత్మహత్య చేసుకున్నా వ్యక్తి అతి సున్నితత్వ మనస్తత్వం మరియు నిందితుడి పైన ఆపాదించబడిన ఆరోపణలు సర్వసాధారణంగా అదే స్థితిలో ఉన్న వ్యక్తిని ఆత్మహత్య పాల్పడే విధంగా ప్రేరేపిస్తారని అనుకోలేము, ఆత్మహత్యకు ప్రేరేపించిన నిందితుదిని దోషిగా నిర్ధారించడం సురక్షితం కాదు. అందువల్ల ప్రతి కేసును దాని స్వంత వాస్తవాలు మరియు పరిస్థితులపై పరిశీలించడం మరియు చుట్టూ పక్కల పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది, ఇది నిందితుడి యొక్క ఆరోపిత చర్య మరియు మృతుని యొక్క మానసిక స్థితిపై ప్రభావం చూపవచ్చు.”

13. ఆత్మహత్యకు ప్రేరేపించే నేరానికి వ్యక్తిని బాధ్యునిగా చేయడానికి, అటువంటి చర్యను ప్రేరేపించడానికి, తగిన రుజువు ఉండాలి. కేవలం దుర్భాషలాడడం లేదా వాడి వేడి చర్చలో మరియు వాగ్వాదం జరిగిన సందర్భంలో మరొకరిని చావమనడం ఆత్మహత్యకు ప్రేరేపించడం కిందకు రాదు. ఆత్మహత్య చేసుకున్నా వ్యక్తి యొక్క అతి సున్నిత మనస్తత్వం మరొకరిని క్రిమినల్ ప్రాసిక్యూషన్ తో ముడి పెట్టకూడదు.

14. ప్రస్తుత కేసులో, అగ్రిమెంటు రద్దు చేసుకోవడానికి మరియు నిందితులు ఇంకా కంపెనీ ఏదైనా ఉంటే దాని బారి నుండి బయట పడడానికి మృతునికి తగినంత

అవకాశం ఉంది. ఇంతే కాకుండ, అమ్మకాలు పెంచే దిశగా అవకాశం గాని, లక్ష్యాలను చేరుకునే స్థితి గాని లేవని కంపెనీని ఒప్పించే దిశగా మృతుడు ప్రయత్నించి ఉండొచ్చు. ఇంకా, సంబంధిత అధికారులను కూడా సంప్రదించి ఉండవచ్చు. కానీ మృతుడు తన జీవితం ముగించేందుకు సిద్ధపడ్డాడు. అయితే మరణించిన వ్యక్తిని నిందించలేము. ఏమైతేనేం,ముందు సూచించిన విధంగా పేర్కొనబడిన కారణాలను పిటిషనరులు మృతుడిని ఆత్మహత్యకు ప్రేరేపించినట్టుగా అర్ధం చేసుకోరాదు.

15. భారత శిక్షాస్మృతి సెక్షన్ 107 ద్వారా మార్గ నిర్దేశం చేయబడిన భారత శిక్షాస్మృతి సెక్షన్ 306 కింద వర్తించే ఏవిధమైన అంశాలు ప్రాథమిక పరిశీలనలో ఈ కోర్టు దృష్టికి రాలేదు. అందువల్ల ఈ కోర్టు అభిప్రాయంలో పిటిషనరుపై ప్రొసీడింగులను కొనసాగించడమనేది కోర్టు ప్రక్రియా దుర్వినియోగం కిందికి వస్తుంది.

16. ఫలితంగా, క్రిమినల్ పిటిషన్ అనుమతించబడింది. 6వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, సికింద్రాబాద్ కోర్టులో యస్.సి.నంబరు.358/2017 కేసులో పిటిషనరుల పైన పెండింగులో ఉన్న ప్రొసీడింగులు రద్దు చేయబడ్డాయి.

17. వివిధ పిటిషనులు ఏమైనా మిగిలి ఉంటే, వాటిని ముగించడమైనది.

_____________

న్యాయమూర్తి

చిల్లకూరు సుమలత

తేది: 28-02-2023.